# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు


తెలంగాణ బుధవారం, 13 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 14 పేజీలు 08 వెల : 6/-


## ఉస్మానియా హాస్పిటల్ తరలింపు.. ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఉస్మానియా జనరల్ హస్పిటల్‌ను గోషామహాల్ స్టేడియంకు తరలించిన విషయంలో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గోషామహాల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా హాస్పిటల్‌ను అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయానిన సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో హాస్పిటల్ నిర్మాణం సరికాదని పిటిషనర్ వివరించారు. ప్రస్తుత మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని హాస్పిటల్ కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే హాస్పిటల్ నిర్మాణం జరుగుతోందన్నారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలల్నో విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని కోర్టు అడ్వకేట్ జరనల్‌ను ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం, ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26వ తేదీకి వాయిదా వేసింది. ఈ లోగా హస్పిటల్ కు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.





## ఖజానా జ్యువెలర్స్‌లో చోరీకి యత్నం

- వెండి అపహరణ.. సిబ్బందిపై కాల్పులు..
- పోలీసుల రాకతో పరార్
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన సైబరాబాద్ సీపీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి పక్కనున్న ఖజానా జ్యువెలరీ షాప్‌లో భారీ దోపిడీకి దుండగులు ప్రయత్నించారు. షాప్ సిబ్బందిపై కాల్పులు జరిపారు. పోలీసులు రావడంతో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగింది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఘటనా స్థలానికి చేరుకుని, దోపిడీకి యత్నించిన తీరును షో రూమ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీ కెమెరాలను పరిశీలించారు. కేసుకు సంబంధించిన వివరాలను సీపీ మీడియాకు వెల్లడించారు. చందానగర్ జాతీయ రహదారి పక్కనున్న ఖజానా జ్యువెలరీ షోరూం ప్రతిరోజూ లాగానే మంగళవారం ఉదయం 10:30 గంటలకు తెరిచారు. తెరిచిన ఐదు నిమిషాల్లోనే ఆరుగురు దుండగులు లోపలికి ప్రవేశించారు. ఒక దుండగుడు షోరూమ్‌లోకి ముందే వచ్చి రెక్కీ నిర్వ హించి వెళ్లినట్టు సీసీ ఫుటేజ్‌ని బట్టి తెలుస్తోంది. లోపలికి ప్రవేశించిన దుండగులు వారి వద్ద ఉన్న గన్‌తో షోరూం సిబ్బందిని బెదిరించి కాల్పులు జరిపారు.

మిగతా 6లో..

## 72 గంటలు హై అలర్ట్

- 3 రోజులు ప్రభుత్వ ఉద్యోగుల సెలవులు రద్దు భారీ వర్షసూచన నేపథ్యంలో సీఎం ఆదేశాలు
- స్కూళ్లు, కాలేజీలకు సెలవులపై కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలి...
- ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చేలా చూడాలి
- క్లౌడ్ బరస్టు సైతం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదు
- హెలికాప్టర్లు, అంబులెన్సులు, మందులు అందుబాటులో ఉండాలి
- హైదరాబాద్లో హైడ్రా అప్రమత్తంగా ఉండాలి.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలి.
- వరద ముంపు బాధితుల పిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి. ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది సెలవులను రద్దు చేసింది. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెళ్లేదు. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి. గతంలో ఊహించని విధంగా ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది. అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తితే, ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి" అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి, 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్‌లో నీరు ప్రమాద స్థాయికి చేరిన చోట్లకు ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో

మిగతా 6లో..

## ఎలక్షన్ కమిషన్ ఓట్ చోరీ, నోట్ బంది లా ఉందంటూ

# కాంగ్రెస్ నాయకుల నిరసన ప్రదర్శన

### క్విట్ ఇండియా ఉద్యమంలా ఎలక్షన్ కమిషన్ నోట్ చేరి పై ఉధృత ప్రచారం

8లో..

## ప్రాజెక్టుల డిజైన్లపై దృష్టి పెట్టండి



నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రపంచవ్యాప్తంగా వస్తున్న కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో)ను ఆధునికీకరించాలని, సకాలంలో ప్రాజెక్టుల డిజైన్లు అందించాలని నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లికల్లు, డిండి ఎత్తిపోతల పథకం డిజైన్ల త్వరగా ఖరారు చేయాలని సూచించారు. మంగళవారం సీడీవో విభాగంపై నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్లు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సీడీవోను బలోపేతం చేయడానికి తక్షణమే కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. వందేళ్ల కింద డిజైన్ చేసి, నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు చెక్కుచెదరకుండా ఉందని, అప్పట్లో డిజైన్లు సిద్ధం చేసిన వారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ), జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సిఫారసులతో సీడీవో ప్రతిష్ఠ మసకబారిందని చెప్పారు. సీడీవో పనితీరు పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని.. దీనికి ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నీటిపారుదల శాఖలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజనీర్లు ఉన్నారని, వారిని సీడీవోలో నియమించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీడీవోలో

మిగతా 6లో..

## బండి సంజయ్‌కి కెటిఆర్ లీగల్ నోటీసులు

- ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో అసత్య ఆరోపణలు
- వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు
- బహిరంగ క్షమాపణ చెప్పకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- లీగల్ నోటీసులో బండి సంజయ్‌కి బిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్ హెచ్చరిక



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యా ఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కెటిఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కెటిఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవ ని కెటిఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు.

మిగతా 6లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## వర్షం పడితే చాలు, రాకపోకల బంద్



**బండి రేవు సమస్యపైఉప ముఖ్యమంత్రి కి 7 గ్రామాల ప్రజల వినతి.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గోవిందాపురం, లక్ష్మీపురం, రామాపురం ,పాతర్లపాడు, నాగులంచ ,రైల్వే కాలనీ తదితర గ్రామాల ప్రజలు అవసరాల కోసం ఖమ్మం వెళ్లాలంటే ,పాతర్ల పాటు నాగులవంచ మధ్యలో గల బండి రేవు పూర్తిగా డామేజ్ అయి కొద్దిపాటి వర్షానికి వాగుపై నీరు ప్రవహించి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నది. మరియు భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద ఉధృతంగా ప్రవహించినప్పుడు ప్రమాదాలు కూడా జరిగినాయి. దీనివల్ల ఐదు గ్రామాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. ఈ యొక్క ప్రజా ప్రభుత్వంలోనైనా ఈ యొక్క బండి రేవు బ్రిడ్జి కి ప్రభుత్వం వారు తక్షణమే నిధులు మంజూరు చేసి ఈ వాగురి ఎత్తు పెంచి బ్రిడ్జిని నిర్మించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్కకి నాలుగు దఫాలుగా పాతర్ల పాడు గ్రామస్తులు విన్నవించడం జరిగింది .గత సంవత్సరం భారీ వర్షాలు వచ్చి ఈ వాగు పూర్తిగా డ్యామేజ్ అయిన పరిస్థితుల్లో ఈ వాగుని వర్షంలో సందర్శించడానికి వచ్చిన బట్టి కి వినతి పత్రం అందించడం జరిగింది. ఇటీవల నాగులవంచటు పాత్రలపాడు అండర్ బ్రిడ్జి దగ్గర పాతర్లపాడు గ్రామ ప్రజాప్రతినిధులు ,గ్రామ రైతులు ,ప్రజలు వారి కాన్వాయిని రిక్వెస్ట్ తో ఆపి ఈ యొక్క బండి రేవు సమస్యను వారికి విన్నవించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు .ఈ బ్రిడ్జికి ఎస్టిమేట్ కూడా వేయించమని అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు .కావున రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఈ బ్రిడ్జిని నిర్మించాలని చుట్టుప్రక్కల ఐదు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వీరుల ప్రాణాలర్పించడంతో స్వేచ్ఛ వాయువును పీల్చుకొగలుగుతున్నాం

**జాతీయత, దేశభక్తి, ఐక్యతను చాటిచెప్పే విదంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించిన బిజెపి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతావని దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అర్పించారని, వారి బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగలుగుతున్నాం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇందూర్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుంచి తిలక్ గార్డెన్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గుండెల నిండా దేశభక్తితో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఇందూర్ నగరం హెూరెత్తి పోయింది. తిలక్ గార్డెన్స్ చౌరస్తా లో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతావని దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అర్పించడం జరిగిందని, వారి బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగలుగుతున్నాం అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారతదేశ ఐక్యతను, జాతీయతను దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా భారత దేశమంతటా నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నగరంలోని గాంధీ చౌక్ నుంచి తిలక్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి అంటే కారణం మనలో ఉన్న




దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయలే అని, తల్లి తండ్రులు కానీ గురువులు కానీ చిన్నప్పటినుంచే పిల్లలలో దేశభక్తి పెంపొందించే విదంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ కు జిజీయా భాయ్ ఎలా దేశభక్తిని నూరి పోషిందో ఆ విదంగా ప్రతి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్ ను తయారు చేయాలన్నారు. సమాజంలో మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారని, అలా చరిత్ర పూటలలో నిలిచినవారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ దేశాన్ని రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ వాడు పరిపాలించి దోచుకుంటే మత ప్రతిపదికన ఈ దేశాన్ని విచ్చిన్నం చేసింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో తల్లి భరతమాత తల వంటి భాగం కాశ్మీర్ లో మన త్రివర్ణ పథకాన్ని ఎగురావేయలేని పరిస్థితి మనం చూసాం అన్నారు. కానీ కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ అధికారం లోకి వచ్చాక ఈ రోజు కాశ్మీర్ వికసిత్ భారత్ లో స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటుందని, దేశంలో శాంతి భద్రతలు కానీ సంక్షేమ ఫలాలు కానీ అట్టడుగు స్థాయి చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు చేరుతున్నాయని అన్నారు. భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ ఒక గుణపాఠం అన్నారు. భారత్ రక్షణ వ్యవస్థ చూసి ప్రపంచ దేశాలు నివ్వేర పోయాయాని అన్నారు. ప్రపంచ దేశాలకే పెద్దన్న పాత్ర పోషించే స్థాయికి భారత్ చేరుకుందని, భారతీయుల అందరి లక్ష్యం జాతీయ పునర్నిర్మాణం భారత దేశాన్ని విశ్వగురుగా చూడాలనే సంకల్పం సాకారానికి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

వర్ధన్నపేట,ఆగస్టు11,టైమ్స్ఆఫ్ వార్త:



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు పల్లె దవాఖాన వైద్యురాలు నేహా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించామన్నారు. శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత, చేతులు కడగడం, పరి శుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్, ఉపాధ్యాయ బృందం రాజకుమారి, రహీం, శ్రీనివాస్, గాయాల సుమన్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు రోజుల్లో డి.ఎ.పీ. యూరియా ఉండవు

- భవిష్యత్‌లో నానో డీ.ఎ.పీ. నానో యూరియా వాడకాలపై ఏరువాక రైతులకు అవగాహన
- కోరమాండల్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్, డాక్టర్ హరి

వర్ధన్నపేట,ఆగస్టు11,టైమ్స్ఆఫ్ వార్త:

రాబోవు రోజుల్లో డి.ఎ.పి., యూరియా అందుబాటులో ఉండవు. అందుకు ప్రత్యామ్నాయంగా ఏరువాక రైతులు నానో డీ.ఎ.పీ, నానో యూరియా లను వాడుకోవాలని కోరమాండల్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్, డాక్టర్ హరి అగ్రానమిస్ట్ అన్నారు. సోమవారం దమ్మన్నపేట గ్రామంలో ఏరువాక రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో స్పందన సొసైటీ నిర్వాహకులు జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరమండల్ కంపెనీ ద్వారా విచ్చేసిన డాక్టర్ హరి అగ్రానమిస్ట్, డెవలప్మెంట్ ఆఫీసర్ ది మంజునాథ్ లు హాజరై, మాట్లాడుతూ.... డిఏపి, యూరియా, నానో యూరియాను వాడుకోవాల్సిన పద్ధతులను వివరించారు. అలాగే రాబోయే రోజులలో డిఏపి, యూరియా ఉండవని, మనమందరము నానో డిఏపి, నానో యూరియా వాడకాలను పెంపొందించుకోవాలని కోరారు. ఏదైనా వాడినప్పుడు మొక్కకు కొద్దిగా కొద్దిగా అప్లై చేయాలని, ఒక్కసారే ఎక్కువ మొత్తంలో వేయకూడదని, కాంప్లెక్స్ ఎరువులు ఎప్పుడైనా దుక్కిలో వేసుకోవాలని, కాంప్లెక్స్ ఎరువులను వాడకాన్ని తగ్గించుకోవాలని



రైతులకు సూచించారు. మేనేజింగ్ డైరెక్టర్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ... మన సంఘంలో ఉన్న సభ్యులందరూ శాస్త్రవేత్తల సూచనల ప్రకారము వ్యవసాయం చేసుకోవాలని, ముమ్మందు మనం కూడా ఎక్కువ రసాయనాలను వాడకుండా నాణ్యమైన పంటలను పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆళ్ళ చిన్న కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్స్, రైతులు పాల్గొన్నారు.

## చెరువుగా మారిన రిత్విక్ కాలనీ రోడ్డు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రిత్విక్ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణం కోసం మే చివర్లో శంకుస్థాపన చేసినా ఇప్పటివరకు పనులు పూర్తికావడం లేదు. ఫలితంగా రోడ్డంతా బురద మయమై, చిన్న వర్షానికే చెరువులా మారుతోంది. వర్షం తగ్గినా కూడా రోడ్డు మీదే నీరు నిలిచి ఉండటంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్నా, పెద్దలు బయట పనుల కోసం వెళ్లాలన్నా ు నిల్వ నీటిలోంచి నడవాల్సిందే. బురదలో చిన్నారులు జారిపడే ఘటనలు జరుగుతున్నాయి. ఈ నిల్వ నీటితో దోమల ఉపద్రవం పెరిగి, డెంగ్యూ-మలేరియా వంటి జ్వరాల బారిన పడుతున్న వారు ఆసుపత్రుల పాలవుతున్నారు. “ఇక మేము భరించలేం వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి” అంటూ కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

## సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

**కలెక్టర్ ను వేడుకున్న రైతులు**

పర్వతగిరి,ఆగస్టు11,టైమ్స్ ఆఫ్ వార్త:

వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మట్టిరోడ్డుకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను మండల కేంద్రానికి చెందిన రైతులు వేడుకున్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళే బాటకు సి.సి రోడ్డు మంజూరు చేసి, నిధులు కేటాయించాలని ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించి వేడుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ...వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి రోల్లకల్లు గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు నుండి వర్ధినేని కేశవరావు, కొల్లూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రాల తూర్పు నుండి వెళ్లే మట్టి దారిని కొల్లూరు వీరయ్య వ్యవసాయ క్షేత్రం వరకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నామని రైతులు తెలిపారు. దాదాపు గత 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన మట్టి దారి వలన బురదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పుడప్పుడు మా సొంత ఖర్చులతో మొరం పోసుకొని, బురద వల్ల కలిగే ప్రమాదాల నుండి తమను రక్షించుకుంటూ మట్టి దారిని వినియోగించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత



పాలకుల సమయంలో వారి వ్యవసాయ క్షేత్రాలతో పాటు ఒంటరిగా ఉన్న గృహాలకు కూడా సిసి రోడ్లు వేసుకున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని పదుల సంఖ్యలో వెళ్లే రైతుల కోసం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వరి కోత మిషన్ వెళ్లడానికి దాదాపు 200 మీటర్లు గల మట్టి రోడ్డును, సీసీ రోడ్డుగా నిర్మించడానికి జిల్లా కలెక్టర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని రైతులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వర్దినేని కేశవరావు, కొల్లూరి వీరయ్య, కొల్లూరి వెంకటమల్లు, కొల్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడి పై జరిగిన దాడికి నిరసనగా ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - న్సువాడ:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో వికలాంగుడి పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం నాడు బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, విహెచ్పి, వారి సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిపై కఠి నచర్యలుతీసుకోవాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ సహాయ కార్యదర్శి సోంపూర్ పోచీరం, మండల అధ్యక్షుడు హస్కుల శ్రీకాంత్, విహెచ్పిఎస్ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ యాదవ్, తదితరులు,



## ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులను పూజించిన విద్యార్థులు
- గత స్మృతులు, జ్ఞాపకాలతో విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు
- విద్యార్థులను ఆశీర్వదించి, ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

వర్ధన్నపేట,ఆగష్టు11,టైమ్స్ఆఫ్ వార్త:

ఇంటర్ పూర్వ విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న కళాశాలలో కలుసుకుని, గురువులను పూజించుకుని, సన్మానించుకుని ఆత్మీయ పలకరింపులతో ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని తక్షశిల జూనియర్ కళాశాల లో ఇంటర్ (2004-2006) సిఇసి గ్రూప్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించి, ఉపాధ్యాయుల దీవెలను పొందారు. విద్యార్థులు ఆహ్లాధ వాతావరణం లో ఉపాధ్యాయులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడం పై ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిడి బుచ్చిపాల్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు ఓంకార చారి, సివిక్స్ అధ్యాపకులు ఐతా సుధాకర్, ఎకనామిక్స్అధ్యాపకులు వెంకన్న, విద్యార్థులు ఆరెల్లి నాగర్జున, కృష్ణ ప్రసాద్, గుడికందుల శ్యాం ప్రసాద్, నందనబోయిన ప్రవీణ్, అల్లాడికర్ణాకర్, ఓరుగంటి ప్రశాంత్, ఐలేష్, సీనపల్లి బిక్షపతి, పిడుగు రాజు, పెల్లి కుమారస్వామి, రంజిత్, సతీష్, మహేష్ తాళ్లపల్లి మౌనిక, కక్కర్ల సుహాసిని, బైరు స్వప్న, సరిత, శ్రీలత, నాగరాణి, సునీత, అనిత, ధనలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
13-08-2025


# పద్మ శ్రీ యస్ ఆర్ రంగనాథన్ జయంతి జాతీయ గ్రంథాలయ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ నళిని శ్రీ , ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసినారు. గ్రంథాలయాలు ఎలా ఉపయోగించుకోవాలో గ్రంథాలయాలు ఉపయోగాలను విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసి నారు. కళాశాల గ్రంథ పాలకుడు అనుముల మోహన్ మాట్లాడుతూ రంగనాథన్ షీయన్ లో 1892 అతి సాధారణ మధ్యతరి కుటుంబంలో జన్మించి బిఎ ఆనర్స్ మద్రాస్ విశ్వవిద్యాలయంలో పీజీ మ్యాస్ ను కంప్లీట్ చేసి ఇంగ్లాండ్లో లైబ్రరీ సైన్స్ చదివారు తన జీవితకాలంలో ప్రొఫెసర్ గా పని చేస్తూనే గ్రంథాలయ అభివృద్ధికి మరియు గ్రంథా పాలకుల అభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి ఎస్ ఆర్ రంగనాథన్, సెప్టెంబర్ 27 1972లో మరణించారు తనసేవలను కొనియా డినారు . గ్రంథాలయాల కృషి గాను భారత ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాన్ని ఇచ్చింది . 100 రూపాయల తపాలా బిళ్ళను కూడా ప్రచురించింది. తన యొక్క సేవలను మరియు విశిష్టతను గురించితెలిపినారు. విద్యార్థులకు గ్రంథ పాలకులు మోహన్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి అంతోటి తిరుపతి రావు, ఇతర అధ్యాపకులు లక్ష్మీకాంతం, పద్మావతి , రమేష్ , రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి , మురళీకృష్ణ . ఆఫీసు సిబ్బంది యుడీసీ మదర్ సాహెబ్ , జస్వంత్ , అరుణ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# బోనకల్ మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల తేజ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడ మైనది ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగారాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అజిద్ షరీఫ్, తల్లాడ మండలం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వైరా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ గారపాటి అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు మండలంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లు పాల్గొని నూత నంగ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులు,సహాయ కార్యదర్శి, కోశాధికారి ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కరివేద కనకారావు, ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా మేడిపల్లి వీర బ్రహ్మచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ కి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా తమ పనులు చేసుకుంటామని ప్రతి ఒక్క సభ్యుడికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ పాల్గొన్నారు

# నాగులవంచ రైల్వే స్టేషన్ మూసివేత నిర్ణయం అసంబద్ధమైనది.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ రైల్వే స్టేషన్ ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్నది ఈ రైల్వే స్టేషన్ పురాతన నాగులవంచ చరిత్రకు ఒక ఆనవాలు .అట్టి చరిత్ర కలిగిన రైల్వేస్టేషన్లో రైల్వే అధికారులు మూసివేతున్నట్టు ఉత్తర్వులు జారీ చేయటం సరి అయినది కాదు .నాగులవంచ రైల్వే స్టేషన్ కు సరైన ఆదాయం లేకపోవడం రైల్వే అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం రైల్వేస్టేషన్కు దశాబ్దాలుగా ప్లాట్ఫారాలు ఏర్పాటు చేయలేదు సరైనటువంటి వసతులు కల్పించలేదు. ఆఖరికి వచ్చే ప్యాసింజర్ రైళ్ల రాకపోకల సమాచారం కూడా ఏర్పాటు చేయలేదు .సరైన ప్రచారం లేక ఏర్పాట్లు లేక రైళ్ల రాకపోకలు తెలవక ఆదాయం తగ్గింది దీని సాగా చూపి రైల్వే స్టేషన్ మూసివేత దుర్మార్గమైన చర్య దీనిని రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు స్పందించాలి. ఒక ఐక్య కార్యచరణ ఏర్పాటు చేయాలి. అందుకోసం చుట్టుపక్కల 15 గ్రామాల ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఎమ్మెల్యే ,ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ చొరవ తీసుకోవాలి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలేటి నాగేశ్వరరావుకోరినారు.

# నూతన వధువుకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కనకయ్య, పద్మజ కుమార్తె హారిక పెళ్లి సందర్భంగా నూతన వధువును పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ,టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, నమస్తే తెలంగాణ మధిర ఇంచార్జ్ తమ్మారపు బ్రహ్మం ,మండల కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని బాబు, కళ్యాణపు నాగేశ్వరరావు ,వైరా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆశీర్వచనాలు అందజేసినారు.

# వైద్య ఆరోగ్య శిబిరము

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని లచ్చగూడెం , నేరడ, సీతంపేట గ్రామంలో చింతకాని వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్య ంలో వైద్య ఆరోగ్య శిబిరము జరిగినది.ఈ రోజు గ్రామంలో వైద్య శాఖ మరియు పంచా యతీ శాఖ ఆద్వర్యం లో ఇంటింటి సర్వే చేసి దోమ లార్వా ఉన్న నీటి నిల్వలుతొలగించి, నీటి గుంతలో టిమోఫస్ ద్రావణం పిచికారి చేసితిమి. వైద్య శిబిరము లో లక్ష గౌడము సీతంపేట రెండు గ్రామాలలో 179 మందిని పరీక్షించి 1 జ్వరము తో ఉన్న వారికి టెస్టులు చేస, మందులు ఇచ్చితిమి. గ్రామంలో ప్రజలందరూ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలుకుట్టకుండా,పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరమువున్నట్లైతే పరీక్షలు చేయించుకోవాలని తెలిపితిమి. కార్యక్రమంలో పల్లె దవా ఖాన డాక్టర్ వెంకటేశ్వరావు ,అనిల్ , పటాన్ సోయల్ సి హెచ్ ఓవీరేందర్ ,సూపర్వైజర్లు కృష్ణారావు,నాగేశ్వరావు , వైద్య సిబ్బంద పద్మ, పద్మావతి , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



బిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్గేట్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పోలీసులు తనిఖీ చేపట్టారు. వాహన తనిఖీలో భాగంగా ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చాకలి నరేందర్ మద్యం సేవించి పోలీసులకు పట్టుబడ్డారు. అతనిని కామారెడ్డి రెండో క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ యందు హాజరపరిచి, రెండు రోజుల జైలు శిక్ష, రూ.200ల జరిమానా విధించారు. అదేవిధంగా మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చినట్లయితే సదరు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న జాకోరా సొసైటీ చైర్మన్ దశరథ్..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం జాకోర గ్రామంలో మంగళవారం గుడ్ల సైదయ్య అకాల మరణం చెందారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియలకు తమ వంతు సహాయంగా సొసైటీ చైర్మన్ దశరథ్ , విష్ణువర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000వెలరూపాయలుఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దత్త గౌడ్ కిరణ్. శ్రీకాంత్ తోపాటు స్థానికులు, తదితరులు, పాల్గొన్నారు.

# నిషిత కాలేజీలో అంతర్జాతీయ యువజన దినోత్సవం


టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 25వ అంతర్జాతీయ యువజన దినోత్సవ పురస్కరించుకొని ప్రేరణ తరగతులు నిర్వహించారు. 25వ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నిషిత కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నిషిత డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్యామ్ సుందర్ ఆగర్వాల్ తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రోటరీ జిల్లా 3150 కాకతీయ రీజియన్ జోన్ 9 న్యూ జనరేషన్ చైర్మన్ సతీష్ షా, గౌరవ అతిథిగా రిటైర్డ్ కాకతీయ తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే. సాయిలు, ప్రత్యేక అతిథిగా నిషిత డిగ్రీ కాలేజ్ అకాడమీ కోఆర్డినేటర్ రాజు హాజరై 25వ సంవత్సర అంతర్జాతీయ యువజన దినోత్సవ నిషిత కళాశాలలో ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రపంచవ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించేందుకు యువత దృష్టిని ఆకర్షించేందుకు ప్రభుత్వాలకు, ఇతరులకు ఇదొక అవకాశం అన్నారు. ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కల్పించడమే ఈ అంతర్జాతీయ యువజన దినోత్సవ ప్రత్యేకత అని, సాంస్కృతిక చట్టపరమైన సమస్యల ద్వారా అపాయంలో చిక్కుకున్న జనాభాకు ఇటువంటి దినోత్సవాల అవసరం ఉందని తెలిపారు. తదనంతరం ఈ కార్యక్రమానికి ప్రత్యేక వక్తగా హాజరైన ట్రేట్కనర్ చంద్రశేఖర్ రాచకొండ విద్యార్థులను ఉద్దేశించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రేరణ తరగతులను నిర్వహించారు. వారి సంభాషణలు విద్యార్థులు ఏ విధంగా తమ లక్ష్యాలను ఛేదించాలి, ఏ విధంగా సమయపాలన పాటించాలి, రానున్న టెక్నాలజీ యుగంలో తమ వంతు పాత్ర ఎలా ఉండాలి, ఉద్యోగరీత్యా అవసరమైన సూచనలు విపులీకరించి తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ ఝువర్, సభ్యులు ఆకుల అశోక్, బీరెల్లి విజయరావ్, బాబురావు, ఆకుల సందీప్, గోపాల్ కిరణ్, డాక్టర్ నవీన్ మాలు, డాక్టర్ అంకిత్ అగర్వాల్, శ్రీకాంత్ ఝువర్, కళాశాల ఆంగ్ల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగ్లా భక్తాంజనేయ స్వామి గుడి వద్ద అన్నప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలో బొమ్మన్ దేవ్ పల్లి లో పోశెట్టిపల్లి శివారులో బంగ్లా భక్తాంజనేయ స్వామి వద్ద మంగళవారం నాడు అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని భక్తుడు అనుసూరి శ్రీనివాస్ ఆర్థిక సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, నస్రుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు పెరిక రామన్న, అరిగే నారాయణ, అనిల్ సెట్ గుప్తా, కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, పర్వయ్య, కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్, కొప్పుల సాయిలు, శేఖర్, తోపాటు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.

# పదవ వార్డ్ డ్రైనేజీ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ లోని 10వర్డ్ చైతన్య కాలనీ లోని డ్రైనేజ్ సమస్యను మున్సిపల్ ఏఈ దృష్టికి మంగళవారం నాడు తీసుకెళ్లిన స్థానిక బిజెపి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజలకు అత్యవసరమైన డ్రైనేజీ, మంచినీళ్లు, విద్యుత్ వ్యవస్థను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలనిఅధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ తృప్తి శివప్రసాద్, శంకర్ గౌడ్,గుడుగుట్ల శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ జగన్మోహన్ రెడ్డి తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# మినీ మహాగర్జన విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బోనకల్ మండలంలో జరిగే పెన్షన్ పెంపు కొరకు మినీ మహాగర్జన విజయవంతం చేయండి .చింతకాని మండలంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జ్ చిలక నాగరాజు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా పెన్షన్ వెంటనే పెంచాలి లేదా ప్రభుత్వం దిగిపోవాలి అని డిమాండ్ చేస్తూ పగిడిపల్లి రవీంద్ర, చిర్ర ఉపేందర్, చాట్ల రాజేష్, వేర్పుల హరికృష్ణ ,కుక్కల దిలీప్, నారపోగు శేఖర్, జల్లపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ బోనాల మహోత్సవంలో కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



హైదరాబాద్ మహానగరంలో హార్టికల్చర్ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సల్లంగా దీవించి, సంపూర్ణ ఆరోగ్య నీ ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టికల్చర్ శాఖ ముఖ్య అధికారులు, సంబంధిత పాలకవర్గం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కి.శే.చంద్రమ్మ శివారావు శెట్కార్ 14వ వర్ధంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని నారాయణఖేడ్ నియోజకవర్గం, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ వ్యవసాయ క్షేత్రంలో, ఎంపీ తల్లి కి. శే. చంద్రమ్మ శివారావు శెట్కార్ 14వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ప్రభావతి కి. శే. అమర్నాథ్ శెట్కార్, ఉ మాదేవి సురేష్ కుమార్ శెట్కార్, మాలదేవి నాగేష్ శెట్కార్, సంగీత జీత్తు శెట్కార్, శ్రీదేవి కి. శే. రాజు శెట్కార్, డాక్టర్ విజయ్ కుమార్ శెట్కార్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, యువనేత సాగర్ శెట్కార్, శివాని శెట్కార్ తదితర కుటుంబ సభ్యుల తోపాటు పీసీసీసభ్యులు శంకరాయ్యస్వామి, రసీద్, నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, రూప్ షింగ్, పిఏసిఎస్ డైరెక్టర్ బస్వారాజ్, మాజీ ఎంపీటీసీ మారుతీ, మాజీ సర్పంచ్ గంగాయ్యస్వామి, నారాయణ రెడ్డి, హావప్ప పటేల్, కొండల్ రెడ్డి, అశోక్, సురేష్ షెట్, బక్షిరాం, రసీద్, సంజీవ్ రెడ్డి, విజయ్ స్వామి, కన్నయ్య, దత్తు, ఎకనాథ్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# “నందిపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు”

- ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన
- భూభారతి దరఖాస్తుల పై రెవెన్యూ అధికారులతో సమీక్ష
- ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి పై ఆరా
- పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ఎరువుల గోడౌన్, నర్సరీ, వెటర్నరీ హాస్పిటల్ తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండల కేంద్రంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, పశు వైద్యశాల, నర్సరీలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, వెంట వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం అయిన పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

## హై రిస్క్ కేసులను సీ.హెచ్.సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయాలి

అంతకుముందు కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కు సూచించారు. హై రిస్క్ కేసులను సీ.హెచ్.సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని అన్నారు. డెలివరీల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరుపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, అలాంటి సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంబాబును, ఎరువుల గోడౌన్ నిర్వాహకుడు ఎం. కార్తిక్ ను ఆదేశించారు.

## గర్భధారణ సేవలు అందిస్తున్నారా..? సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా...? అని ఆరా

పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. వెటర్నరీ హాస్పిటల్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి పశు వైద్యాధికారి డాక్టర్ నితీశ్ వర్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అక్కడి నుంచి నర్సరీని సందర్శించిన కలెక్టర్, మొక్కలు ఆరోగ్యంగా ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో మిగిలి ఉన్న వివిధ రకాల మొక్కలను వేగంగా పంపిణీ చేస్తూ, వాటిని నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావును ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ సంతోష్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీశారు. ఈ నెల 13న చేపట్టనున్న మార్కింగ్ మహా మేళాలో లబ్దిదారులు అందరూ మార్కింగ్ పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. గ్రౌండింగ్ అయిన అనంతరం ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టి వేగంగా పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు౹

# “ఉచిత దంత వైద్య శిబిరం”

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిషిత కాలేజీలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శీను నాయక్, జూనియర్ డాక్టర్లైన డాక్టర్ వినయ్, డాక్టర్ కావ్య, డాక్టర్ శ్రావ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 350 మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించి దంతాల గురించి అవగాహన సదస్సు నిర్వహించి వారికి దంత సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్య రాజు ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించారు.

# బాలికల జూనియర్ కళాశాలలో కొబ్బరి మొక్కల పెంపకం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇది వరకే మొక్కల పెంపకంలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన నేపథ్యంలో కళాశాలలో కొబ్బరి మొక్కలను కూడా పెంచేందుకు ప్రిన్సిపాల్ ఆసక్తిని కనబరిచారు. కళాశాలకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగి సుంకరి లక్ష్మణ్ నాలుగు కొబ్బరి మొక్కలను కళాశాలలో పెంచేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ కొబ్బరి మొక్కలను కళాశాల ఆవరణలో నాటారు. కళాశాల అధ్యాపక బృందం, నేషనల్ హ్యూమన్ రైట్స్ నిజామాబాద్ నగర కమిటీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# దేశం కోసం పోరాటం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

## ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశం కోసం పోరాటం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రఘురాం చేతుల మీదుగా ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లక్నో జిల్లా బెనారస్ యూనివర్సిటీలో ఏర్పడి శాంతి, అభ్యుదయం, సోషలిజం అనే నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అని అన్నారు. 90 సంవత్సరాల పాటు విద్య రంగ సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే ప్రభుత్వ పాలకులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ విద్యార్థుల సమస్యలు పరిష్కారమే మార్గంగా పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమే అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యా కాషాయకరణ చేయాలని ఆలోచనతో మతోన్మాద శక్తులను ప్రేమిస్తూ విద్యార్థులకు మతాలుగా విడదీసి ఆలోచనలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్ దేశవ్యాప్తంగా విద్యార్థులు అందరూ కూడా పోరాటాలకు సిద్ధం కావాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక అనేక మంది విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు సర్టిఫికెట్లు అవసరం ఉన్నప్పటికీ రియంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 మండల ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా నాయకుడు సుభొద్, నాయకులు సంతోష్, కరణ్, కాళీ కుమార్, శ్రీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.




# బొప్పపూర్ బ్రిడ్జి పై నిర్లక్షం ఇంకెన్నాళ్లు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల్ బొపపూర్ గ్రామ సరిహద్దు ప్రాంతంలో ఉన్న బ్రిడ్జి కి మోక్షం ఎప్పుడు వస్తుందో అని ప్రజలు అంటున్నారు. ప్రతి వర్ష కాలంలో బ్రిడ్జ్ పై నుంచి నీళ్లు పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్నారు. ఎప్పటికైనా దీని పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు

# 14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ముగ్గు వేసిన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంగళవారం కాలనీవాసులైన మోయిన్ పటేల్ ఇంటి నిర్మాణం కొరకు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వాహబ్, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ కాలేకే. తాజా మాజీవార్డ్కౌన్సిలర్నార్లనందకిషోర్. కాంగ్రెస్ నాయకులు షాహబ్. అజీమ్.వార్డుఆఫీసర్లు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీఐ, సంపత్ కుమార్.ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత మెరుగు పరిచేలా ఉద్దేశంతో అందరికీ పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారుల నంబర్లు తెలిసే విధంగా సంప్రదించడానికి ముఖ్య ప్రదేశాలలో ప్రధాన కూడలి వద్ద గోడలపై రాశారు. ఎమర్జెన్సీ 100 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 19 30 ,నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# బాగిర్తి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కామారెడ్డిఎమ్మెల్యే

## -కాటిపల్లి వెంకటరమణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూరు మండలంలోనిబాగిర్తిపల్లిగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరియు ఈసన్నపల్లి, ప్రాథమికోన్నత పాఠశాల నుకామారెడ్డిఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మంగళారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల భవనాలను, మధ్యాహ్న భోజన గదులనుపరిశీలించారు. విద్యార్థి,విద్యార్థులకు కలిసి సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులతో మాట్లాడుతూ వివరించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ,విద్యార్థులకు అర్థమయ్యే, విధంగా బోధించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల డిజైన్లపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)..

సమస్యలపై మంత్రి ఆరా తీయగా.. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పరికరాల కొనుగోలులో జాప్యం జరుగుతోందని, తగిన శిక్షణ కూడా అవసరమని అధికారులు మంత్రికి తెలిపారు. ఆయా అంశాల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సీడీవో చీఫ్ ఇంజనీర్‌ను మంత్రి ఆదేశించారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థినిని, కుటుంబాన్ని పరామర్శించిన యుఎస్ఎఫ్ఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల ఆర్మూర్ ప్రాంతంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కావేరి అనే విద్యార్థిని ఇటీవల కళాశాల భవనం పై నుంచి కింద పడి తీవ్ర గాయాలతో జిల్లా కేంద్రాల్లోని ప్రగతి హాస్పిటల్ లో చికిత్స పొందుతుందని తెలుసుకొని వారి కుటుంబాన్ని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షకార్యదర్శులు పెద్ది సూరి, సిద్దాల నాగరాజు మాట్లాడుతూ గతవారం ఆర్మూర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కావేరి అనే విద్యార్థిని వేకువ జామున మూడున్నర గంటలకి బాత్రూంకి వెళ్తున్న సందర్భంలో అకస్మాత్తుగా కోతులు రావడం వలన భయాందోళనకు గురై ప్రమాదవశాత్తు భవనం మొదటి అంతస్తు నుంచి క్రింద పడిపోయిందని, అక్కడున్న సిబ్బంది హుటాహుటిన చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి ఆసుపత్రిలో వైద్యం కోసం తీసుకురావడం జరిగిందని అన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, జిల్లా కలెక్టర్ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడం చాలా అభినందనీయమని అన్నారు. అయితే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు స్పందించడం మంచిదే అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెడితే ఇలాంటి సంఘటన జరగకపోయి ఉండేదని అన్నారు. కోతుల బెడద ఉందని తెలిసినప్పుడు ఆ భవనం లోనికి కోతులు రాకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేసి ఉంటే ఈ సంఘటన జరగకపోయేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన కావేరి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్, నగర ఉపాధ్యక్షులు వేణు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-08-2025)_times of varha main (13-2).qxd 8/13/2025 6:16 AM Page 5

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన మోడీ"

## వెంటనే ప్రధానిగా మోడీ రాజీనామా చేయాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన మోడీ వెంటనే ప్రధానిగా మోడీ రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో ఎలక్షన్ కమిషన్ ను అడ్డుపెట్టుకొని నరేంద్ర మోడీ చేసిన ఓట్ల దొంగతనానికి నిరసనగా ఈ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. మోదీ దిష్టి బొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. వెంటనే కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలిపారు. అయినప్పటికీ విజయవంతంగా కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఎలక్షన్ కమిషన్ ను తన గుప్పిట్లో పెట్టుకొని దొంగ ఓట్లు సృష్టించి అధికారంలోకి రావడం జరిగిందని, రాహుల్ గాంధీ ఓట్లలో దొంగతనం జరిగిందని బయటపెట్టగానే ఎలక్షన్ కమిషన్ తన అధికారి వెబ్ సైట్ ను బ్యాన్ చేయడం జరిగిందని, ఒకవేళ ఎలక్షన్ కమిషన్ తప్పు చేయకుంటే ఎందుకు వెబ్ సైట్ ను బ్యాన్ చేశారో ఎలక్షన్ కమిషన్ సమాధానం చెప్పాలని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. రాహుల్ గాంధీ 10 సంవత్సరాలుగా ఓట్ల నమోదు ప్రక్రియలో తప్పు జరుగుతుందని పదేపదే చెప్తున్న విషయం ఈరోజు వెలుగులోకి వచ్చిందని, ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన అన్నారు. దేశంలో నిజాయితీ గల నాయకుడు కేవలం రాహుల్ గాంధీ అని ఎల్లప్పుడు ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి ఆయన అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కేశ వేణు మాట్లాడుతూ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ను తన ఆధీనంలో పెట్టుకొని దేశంలో ఎన్నో వేల ఓట్లు దొంగతనం గా సృష్టించి మోడీ అధికారంలోకి వచ్చాడు తప్ప ప్రజలు ఎన్నుకున్న నాయకుడు కాదని, దేశానికి నైతికంగా మోడీ ప్రధాని కాదని కేశ వేణు అన్నారు. రాహుల్ గాంధీ మోడీ చేసిన దొంగ ఓట్ల ప్రక్రియను బయటపెడితే బీజేపీ నాయకులు ఏం చేయాలో తెలీక రాహుల్ గాంధీ పై అవాక్కులు చవాకులు పేలుస్తున్నారని ప్రజలు ఇప్పటికైనా గమనించాలని, నిజమైన నాయకులు ఎవరు స్వార్థాల కొరకు వ్యవస్థలను వాడుకుంటున్నారో గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామ కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, వివిధ ఆలయాల చైర్మన్ లు లవంగ ప్రమోద్, మధు సుధాన్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ కృష్ణ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, సంగెం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ వేదికగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్






## పాల్గొననున్న తొమ్మిది కే వి వి బృందాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్రీయ విద్యాలయ బోయిన్ పల్లి క్లస్టర్ స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ వేదికగా "ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్", "ఏక్తా పర్వం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది కేంద్రీయ విద్యాలయాలలో బేగంపేట్, బోయిన్ పల్లి, సీఆర్పీఎఫ్ బార్కాస్, ఎంబీఏ శివరాంపల్లి, జరసంఘం, అదిలాబాద్, బోధన్, డి ఆర్ డి ఓ కంచన్ బాగ్, నిజామాబాద్ కు చెందిన సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు. ఇందులో గానం, నృత్యం, వాయిద్య సంగీతం, నాటకం, సాంప్రదాయక కథనం వంటి ప్రదర్శన కళలతో పాటు చిత్రలేఖనం, శిల్పనం వంటి కళలలో పోటీలు నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలియజేసారు. ఈనాటి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి డాక్టర్ ప్రవీణ్ మామిడాల ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల మధ్య పోటీతత్వం ఏర్పడుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయాలు చదువుతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు కేంద్రీయ విద్యాలయ హైదరాబాద్ విభాగం స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీ నిజామాబాద్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రావు, జ్ఞాన సరస్వతి సంగీత కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర రాజు తో పాటు వివిధ కళా రంగాల నుంచి విచ్చేసిన న్యాయ నిర్ణేతలు, వివిధ కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "పట్టపగలే చోరీ"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతంలో గల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పట్టపగలే తాళ్ళం పగలగోటిన గుర్తు తెలియని దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. ఎవరు లేని సమయంలో చొరబడి తాళాలు పగలగొట్టాడు . ఇందూరు యువత సిబ్బంది కార్యాలయానికి వచ్చే వరికి తాళాలు పగిలిపోయి డోర్స్ తెరిచి ఉండటంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. వెంటనే సి.సి కెమెరాలను చూడగా అందులో రికార్డైన దృశ్యాలను గమనించి 3వ ఠాణా ఎస్.ఐ కి సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో బీ స్మార్ట్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత పర్యటన

### ప్రెస్ క్లబ్ లో సమావేశంలో ఆర్మూర్ నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రంలోని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బి స్మార్ట్ సంఘం నిజామాబాద్ జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్మూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర సంఘం బాధ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై నూతన కమిటీని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి దాదాపు 200 ప్రైవేట్ పాఠశాలలను సభ్యులుగా చేర్చుకున్నట్లు తెలిపారు. త్వరలో జిల్లా కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ ట్రెజరర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బుజ్జ సత్యం, రహమద్ షఫీ, దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి, రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, కోశాధికారి రావు, నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ నందు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతతో మహిళలకు ఆర్థిక భద్రత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి గ్రామంలో మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థికంగా బలోపేతమైతే భవిష్యత్తులో వచ్చే సమస్యలను ఎదుర్కోవడం సులభమవు తుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్ కుమార్,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వెంకట కిరణ్, ఎపిఎమ్ రాజేందర్ హాజరయ్యారు. ఈ సదస్సులో మహిళలకు ఆర్థిక విషయాలు,ముఖ్యంగా బీమా పథకాల ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కల్పించారు. తక్కువ ప్రీమియంతో అధిక ఆర్థిక భద్రతను అందించే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి ప్రభుత్వ బీమా పథకాల్లో తప్పనిసరిగా చేరాలని మహిళలకు సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీలు జరిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్-ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మహిళలు ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తును పొందడానికి ఈ సదస్సు మార్గదర్శకంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం గంగారాం,మహిళా సంఘాల ప్రతినిధులు, సిసిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ ప్రయోజన పథకాన్ని వినియోగించుకోవాలి : తహసీల్దార్ విట్ఠల్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబ యజమాని ఏ కారణం చేతైన మరణిస్తే సదరు కుటుంబానికి తక్షణ సాయంగా 20వేలు ఆర్థిక సాయం అందించే జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మండల తహసీల్దార్ విట్ఠల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరణించిన కుటుంబ యజమాని వయసు 18 నుండి 60 మధ్య ఉండాలని అన్నారు. అర్హులైన వారు మీ సేవలో దరఖాస్తు చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. దరఖాస్తు కోసం మరణించిన వ్యక్తి యొక్క మరణ ధృవపత్రం, మరణించిన వ్యక్తి,లబ్ధిదారుని ఆధార్ కార్డులు, మరణించిన వ్యక్తి,లబ్ధిదారుని పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, లబ్ధిదారుని కుల,ఆదాయ ధృవపత్రం, లబ్ధిదారుని బ్యాంక్ పాస్ బుక్ ఉండాలన్నారు. లబ్ధిదారులు ఈ పత్రాలతో మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని దరఖాస్తు పత్రాలను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన టిఎన్జీవోస్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎన్జీవోస్ జిల్లా శాఖ తరపున కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అంగన్వాడి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న కలెక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ తరపున కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, అంగన్వాడీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అనురాధ, కార్యదర్శి లక్ష్మి, కార్యవర్గ సభ్యులు రేఖ, గీత తదితరులు హాజరైనారు.

## జి జి కాలేజ్ లో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటీ ప్రాంతీయ కేంద్రంలో మంగళవారం ర్యాగింగ్ వ్యతిరేకత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అంటే విద్యా సంస్థలలోను, సమాజంలోను అవాంఛనీయ, అమానవీయ చర్య అని, ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఎటువంటి వేధింపులకు గురిఅయినా కళాశాలలో సిబ్బంది దృష్టికి తీసుకునివస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థుల చేత ర్యాగింగ్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని ఆంటీ ర్యాగింగ్ సెల్ సమన్వయకర్త డాక్టర్ బాలమణి, కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, కామర్స్ విభాగాధిపతి వినయ కుమార్ పాల్గొన్నారు.

## పిడిఎస్యు జిల్లా నాయకుడు రాజేశ్వర్ ముందస్తు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకుండా అర్ధరాత్రి నుంచి ముందస్తు అరెస్టులు చేయటం అప్రజాస్వామికం అని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఈ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు. రాజేశ్వర్ ను అరెస్టు చేసి 4 వ టౌన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటలిజెన్స్ నిఘా వర్గాలు తప్పుడు సమాచారం ఇచ్చి ఇతర సంఘాలు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన ప్రతి సారి పి డి ఎస్ యూ విద్యార్థి నాయకులను నియంతృత్వంగా అరెస్ట్ చేయటం ప్రభుత్వానికి సరైంది కాదని, ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తే విద్యార్థి ప్రజావ్యతిరేకతను కూడకట్టుకుంటారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామికవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "కాంగ్రెస్ ఏలుబడిలో రైతాంగం కంటతడి"

- యూరియా కొరత - అన్నదాతలకు గుండెకోత
- రుణమాఫీ ఒక నాటకం, రైతు భరోసా ఒక బూటకం
- సర్కార్ నిర్లక్ష్యంతో బలిపీఠం పై తెలంగాణ వ్యవసాయం
- వరంగల్ రైతు డిక్లరేషన్ కు సమాధి - మళ్ళీ రైతుల ఆత్మహత్యలకు పునాది
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ కర్కశ ఏలుబడిలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం కంటతడి పెడుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రంగా ఉన్న యూరియా కొరత అన్నదాతలకు గుండెకోత మిగిలిస్తోందని ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన యూరియా కొరత కారణంగా కలత చెందుతున్న రైతులు దిక్కుతోచని స్థితిలో రోడ్డెక్కి యూరియా ఇవ్వని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులను రాసిరంపాన పెట్టే పాపిష్టి పాత రోజులు పునరావతమయ్యాయని రైతులు వాపోతున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఎరువుల కోసం చెప్పులు పాసుబుక్ జిరాక్స్ పేపర్లు లైన్ లో పెట్టి పడిగాపులుగాసే పాడు రోజులు మళ్లీ దాపురించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల సాగుచేసిన మొక్కజొన్న వంటి పంటలకు మందు వేసే సమయంలో యూరియా కోసం రైతులు సొసైటీలఎదుట పడికాపులు కాస్తున్నారని, చెప్పులు పాస్ బుక్ లు, జిరాక్స్ పేపర్లు లైన్లో పెట్టి పొద్దంతా పనులు మానుకొని వేచి ఉంటున్నారని, అయినా వారికి ఒకటి రెండు సంచులకు మించి యూరియా దొరకడం లేదని జీవన్ రెడ్డి పేర్కొంటూ రైతుల దుస్థితి చూసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అరకొర ఎరువుల సరఫరా రైతుల అవసరాలను తీర్చలేక పోతోందని, వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు. ఒకవైపు ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులు రోడ్లు ఎక్కుతుంటే మరోవైపు అసలు కొరతేలేదని యంత్రాంగం చెబుతుండడం సిగ్గుచేటని అయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని, వరంగల్ రైతు డిక్లరేషన్ ను సమాధి చేసి మళ్ళీ రైతుల ఆత్మహత్యలకు పునాది వేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వెయ్యిమందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీసం రైతుబీమా సొమ్ము కూడా రాక వారి కుటుంబాల పరిస్తితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ ఒక




నాటకమని, నిజామాబాద్ జిల్లాలో ఇంకా రెండు లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని, ఒక్క ఆర్మూర్ నియోజకవర్గంలోనే రుణమాఫీ కాని రైతులు ఇంకా 30 వేల మంది ఉన్నారని జీవన్ రెడ్డి వెల్లడించారు. రైతు భరోసా ఒక బూటకమని, ఓట్ల కోసం కాంగ్రెస్ సాగిస్తున్న ఒక డ్రామా అని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యంతో తెలంగాణ వ్యవసాయం బలిపీఠమెక్కుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రాకతో వ్యవసాయానికి చీకటి రోజులొచ్చాయని రైతుల ఆవేదన చెందుతున్నారనికేసీఆర్ వస్తేనే మళ్ళీ రైతాంగానికి స్వర్ణ యుగం వస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## వనం లేనిదే మనం లేము

టైమ్స్ అఫ్ వార్త, నాగారం



ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.వనం లేనిదే మనం లేము.ప్రతి ఇంటా కనీసం రెండు మొక్కలు నాటండి.ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగస్వాములు కండి..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన వన మహొత్సవం కార్యక్రమంలో బాగంగా ఈరోజు శాంతినగర్ గ్రామంలో నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ యాకుబ్ వలి గారు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు షేక్ జాన్, చిప్పలపల్లి శేఖర్,బడేసాబ్, అక్బర్ పాషా లాలూ, బడేసాబ్ పాల్గొన్నారు.

## ఖజానా జ్యువెలర్స్‌లో చోరీకి యత్నం

(మొదటి పేజీ తరువాయి)..

అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కాలులోకి బుల్లెట్ దూసుకెళ్లింది. దాంతో షోరూం సిబ్బంది భయపడి పరుగులు పెట్టారు. బంగారం ఉన్న అల్మార తాళం చెవి ఎక్కడని అసిస్టెంట్ మేనేజర్ సతీష్‌ను దుండగులు బెదిరించారు. ఘటనా స్థలంలో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఒకటి అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కాలిపై, రెండవది షో రూమ్‌లో రూఫ్‌పైకి కాల్పులు జరిపారు. ఈ సమయంలోనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల రాకను గమనించిన దుండగులు అక్కడి నుంచి పారిపో యారు. నిందితులు షాప్‌లో పది నిమిషాలు మాత్రమే ఉన్నారు. వెండి వస్తువులు దోచుకెళ్లారు. బంగారు ఆభరణాలు చోరీకి గురి కాలేదు. ఎంత వెండి చోరీకి గురైంది అనేది స్పష్టత రావాల్సి ఉంది. దుండగుల వద్ద మూడు తుపాకులు ఉన్నట్టుగా షాప్ సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి తెలుస్తోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఆరు ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల జిల్లాల పోలీసులను, టోల్ గేట్ల వద్ద కూడా ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ఎవరు..? ఎక్కడి నుంచి వచ్చారనే దానిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని సీపీ తెలిపారు.

## లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామికి అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రమోషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షునిగా, ఎన్సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ డాక్టర్ మేకల రామస్వామికి కళాశాల విద్య కమిషనర్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, కార్యాలయ బృందం డాక్టర్ రామస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విధుల పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, నిరంతరం చురుకుగా పనిచేసే తత్వం ఉన్న అధ్యాపకుడు డాక్టర్ రామస్వామి అని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, అకడెమిక్ కోఆర్డినేటర్ నహేదా బేగం, స్టాఫ్ క్లబ్ కన్వీనర్ రంజిత, పీఆర్ఓ డాక్టర్ దండు స్వామి, వినయ్ కుమార్, రమేష్ గౌడ్, రామకృష్ణ, అనసూయ, ఉమా కిరణ్, గంగాధర్, నరేష్ కుమార్, వెంకటేష్ గౌడ్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, తదితర అధ్యాపకులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎడపల్లి పోలీసులు అద్భుతమైన పని

### నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై వాహనదారుల పాలిట యమపాశాలుగా మారిన గుంతలను ఎడపల్లి పోలీసులు పూడ్చివేసి ఆదర్శంగా నిలిచారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారిపై గుంతలు ఏర్పడి, ప్రమాదాలకు నిలయాలుగా మారాయి.ఈ గుంతల వల్ల నిత్యం వాహనదారులు,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనేక ప్రమాదాలు కూడా సంభవించాయి.ఈ పరిస్థితిని గమనించిన ఎడపల్లి పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ప్రమాదాలు జరగకుండా నివారించడానికి ముందుకొచ్చారు. ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది అంతా కలిసి కంకర డస్ట్‌తో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేశారు.ఈ చర్యతో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని,ఎడపల్లి పోలీసుల ఈ చొరవ పట్ల స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఇలాంటి పనులు చేయడం అభినందనీయమని ప్రజలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల రమతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాకు రాష్ట్రస్థాయి యోగా చాంపియన్షిప్

### 12 మంది ప్రాతినిధ్యం, 24 మెడల్స్ సొంతం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో నిజామాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర సీనియర్, సీనియర్ ఏ, బి, సి విభాగంలో నిజామాబాద్ జిల్లా యోగాసనా క్రీడాకారులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనతో చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. జిల్లా నుంచి 12 మంది యోగ సాధకులు ఈ పోటీల్లో పాల్గొని 24 మెడల్స్ గెలుచుకున్నారు.విజేతలైన యోగ సాధకులు సెప్టెంబర్ 9 నుంచి 14 వరకు చత్తీస్గడ్ దుర్గ్ లో జరిగే జాతీయస్థాయిగా పోటీలలో పాల్గొననున్నారు.

### విజేతలు వివరాలు :- సీనియర్ బాలికలు

డి. ప్రియాంక ట్రెడిషనల్ విభాగంలో సిల్వర్ మెడల్, బ్యాక్ బెండింగ్ విభాగంలో బ్రోంజ్ మెడల్, ఏం. రిత్విక ట్విస్టింగ్ బాడీ గోల్డ్ మెడల్,ఆరస్టిక్ సింగల్ సిల్వర్ మెడల్, ఆరస్టిక్ పెయిర్ గోల్డ్ మెడల్, బీ. నిత్య,ఫార్వర్డ్ బెండ్ గోల్డ్ మెడల్, లెగ్ బాలన్స్ గోల్డ్ మెడల్,ఆరస్టిక్ పెయిర్ గోల్డ్ మెడల్

### సీనియర్ బాలురు :-

ట్రేడిషనల్ బ్రోంజ్ మెడల్ సీనియర్ మహిళలు (28 - 35 ఏజ్) ఆర్. ప్రియాంక,,ట్రేడిషనల్ గోల్డ్ మెడల్, బ్యాక్ బెండ్




ఫస్ట్ ప్లేస్ కే. అను ఫార్వర్డ్ బెండ్ గోల్డ్ మెడల్, ట్విస్టింగ్ బాడీ ఫస్ట్ ప్లేస్, సూపిన్ ఫస్ట్ ప్లేస్, సీనియర్ బాలురు (28 - 35 ఏజ్ ) కే. గంగాధర్.ఫార్వర్డ్ బెండ్ గోల్డ్ మెడల్,ట్విస్టింగ్ బాడీ గోల్డ్ మెడల్,హ్యాండ్ బాలన్స్ ఫస్ట్ ప్లేస్, ట్రేడిషనల్ సెకండ్ ప్లేస్, సీనియర్ పురుషులు (35 - 45 ఏజ్) ఎం. అబ్బయ్య, ఫార్వర్డ్ బెండ్ సెకండ్ ప్లేస్, సూపిన్ థర్డ్ ప్లేస్, సీనియర్ మహిళలు(45 - 55 ఏజ్) డి. పద్మ ట్రేడిషనల్ సెకండ్ ప్లేస్, ఫార్వర్డ్ బెండ్ ఫస్ట్ ప్లేస్, హ్యాండ్ బాలన్స్ ఫస్ట్ ప్లేస్, ఏ. కృష్ణవేణి, ట్విస్టింగ్ బాడీ థర్డ్ ప్లేస్, సూపిన్ ఫస్ట్ ప్లేస్ సాధించారు. అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ స్థాయికి ఎంపికైన యోగ క్రీడాకారులను జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోగ రత్న ఎక్కొండ ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడు బి. రామచంద్రర్, జిల్లా కార్యదర్శి టీ. బాల శేఖర్, కార్యనిర్వాహ కార్యదర్శి జి. సంగీత, ఎం. భూమా గౌడ్, రఘువీర్, జ్యోతి అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా ఇలాంటి మెరుగైన ప్రతిభతో ప్రదర్శన కనపరిచి మన జిల్లాకి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో జిల్లా నుంచి న్యాయ నిర్ణయతలుగా టీ. బాల శేఖర్, జి. సంగీత,ఎం. భూమా గౌడ్ కోచ్ గా టీ. జ్యోతి, టీం లో టీ. రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### సీ.పీతో కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి 63వ నెంబర్ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ, పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు చర్చించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈ.ఈ ఎ.మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష, 108 ఈఎంఆర్ఐ సంస్థ ప్రతినిధి రామలింగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రసాద్, విజయానంద్ ను అభినందించిన డైరెక్టర్ సందీప్ శాండిల్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డ్రగ్స్ పై చిత్రీకరించిన యూట్యూబ్ షార్ట్ ఫిలిం ను ప్రదర్శించిన ప్రసాద్ ను అతనికి సహకరించిన విజయానందును డైరెక్టర్ సందీప్ శాండిల్య అభినందించారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్, అవగాహన కార్యక్రమంలో నగరానికి చెందిన ఎల్. ఎస్. ఎస్. ప్రసాద్ డ్రగ్స్ పై చిత్రీకరించిన యూట్యూబ్ షార్ట్ ఫిలిం ను ప్రదర్శించారు. డైరెక్టర్ సందీప్ శాండిల్య సమాజంలో యువతకు ఎంతో ఉపయోగపడే చక్కటి షార్ట్ ఫిలిం తీసినందుకు ప్రసాద్ ను ఆతనికి సహకరించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ అవేర్నెస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ విజయానంద్ ను డైరెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ ఎ స్పీ సీతారాం, ఏఎస్పి కృష్ణ మూర్తి, సీఐ శ్రీనివాస్ రావు, లయన్స్ డిస్ట్రిక్ట్ - హెచ్ గవర్నర్ గంప నాగేశ్వర రావు, ఇంపాక్ట్, లయన్స్ సభ్యులు, పాలిటెక్నిక్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## 150 ఏళ్ల భారీ మర్రిచెట్టు నేలమట్టం..

పరిగి: సుమారు నూట యాబై ఏళ్ల నాటి పురాతన భారీ మర్రిచెట్టు నేలమట్టమైంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా సమీపంలో బాలు టిఫీన్ సెంటర్ వద్ద ఈ వృక్షం నెలకు కూకటీ వేళ్లతో పెకులించి కింద పడింది. గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాలకు ఈ మర్రి చెట్టు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వేర్లతో పూర్తిగా పడిపోయిన మర్రి వృక్షాని పరిశీలించారు. ప్రతి రోజు ఈ చెట్టు కింద బాలు అనే వ్యక్తి టిఫీన్ సెంటర్ నడిపేవాడు. అయితే ఈ రోజు ఉదయం భారీగా వర్షం పడటంతో టిఫీన్ సెంటర్ బంద్ చేశాడు. దీంతో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. షాద్‌నగర్ నుంచి పరిగికి వచ్చే రహాదారిలో ఈ చెట్టు పడిపోవడంతో ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగలేవు. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అటు ఆటూ రెండు స్థంబాలు విరిగి నెలకు వంగిపోయాయి.

TIMES OF VARTHA (13-08-2025)_times of varha main (13-2).qxd 8/13/2025 6:16 AM Page 7



# మాదిగ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి మాదిగ జర్నలిస్టుల పాత్ర అమూల్యమైనది
- మంత్రి పదవి అనేది నా ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు ఇచ్చిన గౌరవం
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మన జాతి ఐక్యతతోఉంటే ఏదైనా సాధించగలం.
- పశువుల కాపరి నుండి డాక్టర్, డిప్యూటీ సీఎం అయ్యా
- దండోరా ఉద్యమంలో పనిచేయడం వల్లనే వైయస్ రాజశేఖర్ రెడ్డి నాకు టికెట్ ఇచ్చారు
- మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య
- మాదిగ జర్నలిస్టులకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి
- మాదిగ జర్నలిస్టులకు ఇందిరమ్మ,అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- మాదిగ జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్దాం
- టిఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ





**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

మాదిగ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం రెండవ రాష్ట్ర మహాసభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇంటి స్థలాలు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు సమాజంలో ఉన్నత విలువలతో కూడిన వార్తలను రాయాలని సూచించారు. మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని కొనియాడారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ మాదిగలు ఐక్యతతో ఉండి అన్ని రంగాల్లో తమ వాటా కోసం ఉద్యమించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమం తో పాటు ఎన్నో సామాజిక ఉద్యమాల్లో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని అభివర్ణించారు. సృష్టిలో సమాజానికి డప్పు ద్వారా సమాచారాన్ని చేరవేసిన మొట్టమొదటి జర్నలిస్టు మాదిగేనని గుర్తు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంగీతపు రాజలింగం, మైసా ఉపేందర్ ప్రసంగించారు. టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం మానవతా కోణంలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. అనంతరం టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూర్గుల నాగేందర్,తక్కల్లపల్లి రాజేందర్ లకు దళితరత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాల్వాయి బాలయ్య, గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, జిలకర కృష్ణకర్, ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, అధికార ప్రతినిధి పెంద్యాల సుమన్, ఉపాధ్యక్షులు మైలారపు ప్రేమ్ కుమార్, బొల్లెపాక రాజేష్, కాటేపాగ హుస్సేన్, పానుగంటి సురేందర్, కార్యదర్శులు కడియం నాగయ్య, పెద్దింటి శ్రీనివాస్, పుల్ల గళ్ళ శ్రీధర్, సుక్క అశోక్, అంకగళ్ల కరుణాకర్, దుబ్బ నాగేష్ తోపాటు రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల స్థాయి రిపోర్టర్లు,పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- పర్యావరణ రక్షణకు పాటుపడాలి..
- డీజే లు, బాణాసంచా పూర్తిగా నిషేదం
- సూర్యాపేట జిల్లా ఐపిఎస్, నరసింహ

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. త్వరలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసు శాఖ సూచించే నియమ నిభందనలు పాటించాలని ఎస్పి కోరారు. మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ రక్షణకు బాధ్యతగా ఉండాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా చేయవద్దు, డీజే లు పెట్టవద్దు, బాణసంచా పెల్చవద్దు అని అన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అన్ని అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రయాణికులకు, సామాన్యులకు, ఇతర మత్తస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మండపాలు ఏర్పాటు చేయడం మంచిది అని తెలిపినారు. శాంతి సామరస్యాల ప్రతీకగా ఉత్సవాలు ఉండాలని అన్నారు, మండపాల వద్ద నిబంధనలు పాటించాలి, పోలీసు అనుమతులు తీసుకోవాలని కోరారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలి, జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

- పాఠశాలను సందర్శించిన గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ జిల్లా నాయకులు శివరాత్రి కవితా విద్యాసాగర్
- విద్యా వాలంటరీ నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని హామీ
- స్వాతంత్ర దినోత్సవ క్రీడా లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తా

**టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ కోరారు. పుట్టపాక ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 మంది విద్యార్థులకు కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలకు ఒక విద్యా వాలంటరీను నియమించి .ఏడాది పాటు వేతనం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేస్తానన్నారు. భవిష్యత్తులో కూడా పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి సహాయం కావాలన్నా విద్యార్థుల కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, గ్రామ పెద్దలు దొంతగాని పెద్దలు, దొంతగాని అమరేందర్, పిట్ట రాములు ,గాజుల మహేష్,జోకు మహేష్, బోయిని మల్లేష్, ఈదుల విక్రమ్ ,పంకేర్ల వికాస్ ముంత సాయి ముంత శ్రీశైలం,గాజుల సిద్దు రాచకొండ గిరిబాబు, ఉపాధ్యాయులు .అంతటి శ్రీను, విమల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలైన కరెంటు కష్టాలు...

- అరకోర వర్షాలతో ఎండిపోతున్న పంట పొలాలు
- రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించాలి
- బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచారిబడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఉన్న కరెంటు సబ్ స్టేషన్ రైతులతో కలిసి సందర్శించి కరెంటు సమస్యల మీద అక్కడి అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం చుట్టుపక్కల గ్రామాలకు త్రి ఫేస్ కరెంటు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, గత కొన్ని రోజుల నుండి కరెంటు సక్రమంగా రావడం లేదని, అరకోరుగా వర్షాలు పడుతున్నాయని పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారని, రాత్రి సమయాల్లో కరెంటు ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులతో మాట్లాడిన కూడా మాపైన ఉన్న అధికారులు చెప్పున్న ప్రకారం కరెంటు ఇస్తున్నామని సబ్ స్టేషన్ లో ఉన్న అధికారులు తెలిపారని ఆమె పేర్కొన్నారు .కాంగ్రెస్ అంటేనే కష్టాలు... కష్టాలు అంటేనే కాంగ్రెస్ అని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో కాలిపోయే మోటర్లు పేలు పోయే ట్రాన్స్ఫార్మర్లు తప్ప 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని ఆమె పేర్కొన్నారు. పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ ఇచ్చి రైతులను రారాజు చేస్తే, 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 గంటలలోపే రైతులకు కరెంటు ఇచ్చి రైతులను ఇబ్బంది చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందన్నారు. మూడు నెలలు గడుస్తున్నా కూడా సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్న కూడా ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆమె విమర్శించారు. మూడు సంవత్సరాలు గడిస్తే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మళ్లీ రైతు రారాజు అవుతాడని ఆమె అన్నారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే రైతులతో కలిసి ములుగు జిల్లాలలో ఉన్న మంత్రి ధనసరి అనసూయ క్యాంపు ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేస్తామని ఆమె హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దుర్గం రమణయ్య, కోట సురేష్ గౌడ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాఆవిష్కరణ విజయవంతం చేయాలి

- చిన్న గూడూరు గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక
- జిల్లా కమిటీ కి గాడిపెల్లి అనిల్ ఎన్నిక
- గౌడ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగునిగంటి కమాలకర్ గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిటైమ్స్ ఆఫ్ వార్త**



ఈనెల ఆగష్టు16వతేదిన మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని గౌడ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గునిగంటి కమాలకర్ గౌడ్ అన్నారు.మంగళవారం చిన్నగూడూరు మండలం కేంద్రంలో జరిగిన సమావేశంలో గౌడ యువజన సంఘం జిల్లా సలహాదారులు మండ.విక్రమ్ గౌడ్,గండి.వీరేందర్ గౌడ్ గంధసిరి.వేణు గౌడ్ తో కలిసి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు నలమాస సాయి గౌడ్ జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నగూడూరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌడ యువజన సంఘం జిల్లా కమిటీ కి గాడిపెల్లి అనిల్ ఎన్నిక గౌరవఅధ్యక్షులు–గునిగంటి.మహేష్,మండల అధ్యక్షులు–లగ్గల.సాయి, ప్రధాన కార్యదర్శి–గాడిపెల్లి.లోకేష్, ఉపాధ్యక్షులు–పోన్నం.వెంకటేష్,ఉపాధ్యక్షులు–కోల.బాబు కార్యదర్శి–గంధసిరి.ఉపేందర్ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన జిల్లా మరియు మండల కమిటీని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ గునిగంటి.రాజేష్ వివిధ గ్రామాల గౌడ సంఘం సోసైటి అధ్యక్షులు గౌడ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండులో మరుగుదొడ్లు లేక ప్రయాణికుల అవస్థలు

**టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి**



ములుగు జిల్లాలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు తాళాలు వేసి మూసివేయడంతో ప్రయాణికులకు మూత్రశా లలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు గద్దం భద్రయ్య తెలిపారు. ప్రయాణికుల కోసం బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ఓపెన్ చేసి ఉంచాలని అధికారులను కోరారు. ఇప్పటికే గత 15 రోజులుగా బస్టాండ్ నిర్మాణం పనుల్లో భాగంగా బస్టాండ్ లో ఉన్నటువంటి మరుగుదొడ్లను పూర్తిగా తాళాలు వేసి మూసివేయడంతో ప్రయాణికులకు పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ లో వాటర్ సౌకర్యంతో పాటు అక్కడ ఒక వ్యక్తి సదుపాయం కల్పించి మరుగుదొడ్లు ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మల్లంపల్లి కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త–ములుగు జిల్లా ప్రతినిధి**




79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లంపల్లి మండల కేంద్రంలో దేశభక్తి జ్వాలలు రగిలాయి. జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆదేశాల మేరకు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల విద్యార్థులు, యువత, జాతీయవాదులు ఉత్సాహంగా పాల్గొని తిరంగా పతాకాలను ఆకాశానికెగురవేశారు. వీధులంతా "భారత్ మాతా కీ జై" నినాదాలతో మార్మోగిపోయాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "మన సైనికుల త్యాగానికి గౌరవంగా ప్రతి ఇంటి పైభాగాన తిరంగా ఎగరవేయాలి. ఆపరేషన్ సింధూర్ విజయాలు, మన సైన్య ధైర్యం ప్రపంచానికి నిదర్శనం. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ విశ్వగురువు స్థాయికి చేరువవుతోంది. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం మన ఉమ్మడి విజయం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం" అని పేర్కొన్నారు. మోదీ పరిపాలనలో దేశభక్తి మరింత బలోపేతం అయిందని, భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు బాణాల రాజ్‌కుమార్, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, ములుగు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బండి బాబు, బీజేవైఎం నాయకులు ప్రమోద్ రెడ్డి, పోతరాజు రమేష్, బైకని మహేందర్, రాజు, చింత నిప్పుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రజలకు శాపం

## కెనాల్ పై తాత్కాలిక సౌకర్యం ఏర్పాటు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :**

ములుగు జాతీయ రహదారి పై మల్లంపల్లి సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో కాంట్రాక్టర్ అలసత్వం ప్రదర్శించడం వల్ల నే రహదారి పై ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. మల్లంపల్లి పై గతంలో ఉన్న పాత బ్రిడ్జిని తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మాణానికి కాంట్రాక్టు శ్రీకారం చుట్టాడు. అయితే పనులు చేపట్టే వర్కర్లు జెసిబి తో బ్రిడ్జి పక్కకు ఆనుకొని ఉన్న మట్టినంత తోడడంతో బ్రిడ్జి పొంగి కూలిపోయింది. బ్రిడ్జికి ఎలాంటి ప్రమాదం లేకుండా మట్టి తీసివేస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండకపోవు. వర్కర్లు చేసిన పనికి బ్రిడ్జి కూలిపోవడంతో వేలాదిమంది ప్రజలు తమ వాహనాలలో అదనంగా 25 కిలోమీటర్లు ప్రయాణం చేసి ములుగు చేరుకోవాల్సి వస్తుంది. దీనితో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడం గాక కాలయాపన, ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి పక్కన తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్

దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ క్రైమ్ రేటుతో పోలిస్తే తెలంగాణలో దాదాపు 10 రెట్లు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ షాకింగ్ విషయాలను జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి) మంగళవారం విడుదల చేసిన 2022 మధ్యంతర డేటా పేర్కొంది. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ రేటు సగటున 4.8 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది 40.3 శాతంగా నమోదైంది. దీంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచినట్లైంది. దక్షిణాది రాష్ట్రాల్లోనే సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రియాశీలంగా ఉన్నట్లు ఈ నివేదిక తేటతెల్లం చేస్తోంది. తెలంగాణ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. ఇతర రాష్ట్రాల విషయానికొస్తే, మహారాష్ట్రలో సైబర్ క్రైమ్ రేటు 6.6 శాతంగా నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.4, అసోంలో 4.9, ఉత్తరప్రదేశ్, ఒడిశాలలో 4.3 శాతం చొప్పున ఉంది. పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కేవలం 0.4 శాతం క్రైమ్ రేటుతో మెరుగైన స్థానంలో ఉంది.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
13-08-2025


### ఎలక్షన్ కమిషన్ ఓట్ చోరీ, నోట్ బంది లా ఉందంటూ

# కాంగ్రెస్ నాయకుల నిరసన ప్రదర్శన

**క్విట్ ఇండియా ఉద్యమంలా ఎలక్షన్ కమిషన్ నోట్ చేరి పై ఉధృత ప్రచారం**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు యాదాద్రి జిల్లా భువనగిరి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో దేశ ఎలెక్షన్ కమిషన్ బిజెపి అనుకూలంగా నోట్ చోరీ కార్యక్రమం చేపట్టినట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవాదదళ్ నాయకులు భువనగిరి పట్టణ కేంద్రంలో మంగళవారం భారీ ప్రదర్శన చేపట్టారు.
.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోట్నక్ ప్రమోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం దేశ స్వతంత్రం సమయాన దేశ ప్రజలందరూ నిర్వహించిన క్విట్ ఇండియా ఉద్యమం తరహాలో ఎలక్షన్ కమిషన్ చేస్తున్న నోట్ చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటూ ఆయన కోరారు. బ్రిటిష్ వాళ్ళు భారత్ దేశాన్ని విడిచి పోయేందుకు చేపట్టిన ఉద్యమం తరహాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, పార్లమెంట్ ప్రత్యక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన నోట్ చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. “Do or Die” నినాదం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ భువనగిరి పట్టణ అధ్యక్షులు సేవాదళ్ ఠాకూర్ ప్రకాష్ టౌన్, జనరల్ సెక్రెటరీ వేషాల ఉమాకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని జితేందర్ భువనగిరి పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి కౌసర్ మండల కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ శివుడు ప్రేమ్ కుమార్ రవీందర్ రెడ్డి సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తులసినగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




ఇటీవల కురిసిన భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో వరద నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్నా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎమ్.సి ఇంజినీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఊట నీరు పొంగి డ్రైనేజీ లైన్ గుండా రోడ్లపైకి ప్రవహించడంతో నీరుతో పాటు మట్టి కూడా రోడ్డుపైకి వచ్చి కాలనీ వాసులకు సమస్య ఏర్పడిందని అన్నారు. వెంటనే వరద నీటి ప్రవాహం ఆగేలా చర్యలు తీసుకుని, రోడ్డుపై ఉన్న మట్టిని కూడా తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ఇప్పుడున్న డ్రైనేజీ లైన్ చిన్నగా ఉ ండి, నివాసాలు పెరగడంతో నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుందని, తొందరలో పెద్ద లైన్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్ గౌడ్, రమేష్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు...

## 72 గంటలు హై అలర్ట్

మొదటి పేజీ తరువాయి)..

మూడు కమిషనరేట్లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని చెప్పారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల్లో పబ్లిక్ అలర్ట్ ప్రసారం చేయాలని చెప్పారు. ”24 గంటల్లో 2 సెంటిమీటర్ల వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి. క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయకుండా సమాచార శాఖ ఎప్పటికప్పుడు వారికి సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి” అని ఆదేశించారు. అధికారుల మధ్య నిరవధికంగా కమ్యూనికేషన్ ఉ ండేలా అత్యవసర గ్రూప్‌లను ఏర్పాటు చేసి జట్టుగా పరిస్థితులను ఎదుర్కోవాలని చెప్పారు. ఏదైనా జిల్లాలో అధిక వర్షపాత సూచనలు ఉంటే ఆయా ప్రాంతాలపై అవగాహన ఉన్న సీనియర్ అధికారులను అక్కడి పర్యవేక్షణకు ఉపయోగించాలని కోరారు. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలకు హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేందుకు వీలుగా వైద్యులు, ఔషధాలు ఇతర ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పిడుగుపాట్లతో పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయినప్పుడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించి బాధితులకు పరిహారం అందేలా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

## వినాయక చవితి .. బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం..

**గణేష్ నవరాత్రుల ను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.. సీఐ**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమవుతున్నారు. బాలా నగర్ సీఐ నర్సింహా రాజు భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, డిఐ సక్రమ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పోలీసులతో సహకరించాలని సీఐ నర్సింహా రాజు కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియ జేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం డిఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు.. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని. మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అంది ంచాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## బండి సంజయ్‌కి కెటిఆర్ లీగల్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి)..

బండి సంజయ్ తన హెూ దాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్ఠను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలు ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పారు. అయితే కేంద్రమంత్రి పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తమ క్లయింట్ కెటిఆర్ పరువుకి భంగం కలుగుతుందని న్యాయవాదులు నోటీసులో పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకూ ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడిపై అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీసులో కెటిఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీసులో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కెటిఆర్ తరపున బండి సంజయ్ కెటిఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. కెటిఆర్, అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీసులో డిమాండ్ చేశారు. నోటీసు అందిన ఏడు రోజులలోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణల వల్ల కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని కెటిఆర్ న్యాయవాదలు నోటీసులో పేర్కొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : బండి రమేష్

**సోషల్ మీడియాలోనూ మహిళా కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పనిచేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మహిళా గ్రూపులను ఏకం చేసి వాటిని బలోపేతం చేసి ప్రత్యేక పథకాలను కేటాయించడం ద్వారా మహిళల్లో ఆర్థిక సాధికారత తీసుకురావాలని సీఎం దృడసంకల్పం అన్నారు. మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ రాజనోళ్ళ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు త్వరలో ఏర్పాటు చేయబోయే బూత్ కమిటీల ఏర్పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు గమనించాలని వాటిని పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి మహిళా కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని అయన సూచించారు. పార్టీ కోసం పని చేస్తూ పోతే పదవులు వాటతట అవే వస్తాయని తద్వారా పార్టీలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. సోషల్ మీడియాలోనూ మహిళా కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి రజిత రాష్ట్ర కార్యదర్శి రీనా బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఇతర మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ కోసం కృషి



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ ప్రభుత్వం నగరంలోని అన్ని చెరువుల పునరుద్ధరణ కోసం కఠిన చర్యలు తీసుకుంటూ కృషి కొనసాగిస్తోందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,ఈఈ ఇరిగేషన్ నారాయణ, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ ఇంద్ర బాయి, డీఈ శ్రీదేవి, ఏఈ ప్రశాంత్ , మన్యం నాయక్ , ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి , నియోజకవర్గ నాయకులు కాలనీ నివాసులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ డివిజన్ కానమేట్‌లోని మొండి కుంట చెరువు వద్ద నాళాల పునరుద్ధరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో నీరు నిల్వవడం వల్ల వరదల సమస్యలపై స్థానిక కాలనీ సభ్యులు తమ ఆందోళనలు వ్యక్తం చేశారు. అనంతరం,డీ సిల్టింగ్,బండ్ల మరమ్మతులు,పునరుద్ధరణ,కాల్వల పునరుద్ధరణపై దృష్టి సాధించడం జరుగుతుందని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, రాజేష్, ప్రశాంత్, రాము, చౌదరి,కిషోర్,రవి,వర్మ, చంద్రశేఖర్ తదితరులున్నారు

## ఎడ్ల వీరయ్య అకాల మరణం..

**ఎడ్ల వీరయ్య కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

టి న్యూస్ సినియర్ రిపోర్టర్ ఎడ్ల రంజిత్ తండ్రి ఎడ్ల వీరయ్య స్వర్గస్తులైనారు... ఈ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, రంజిత్ స్వగ్రామం మహబూబాద్ జిల్లా రాజోలు గ్రామంలోని వారి స్వగృహం నకు వెళ్లి , వీరయ్య చిత్ర పటమునకునివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ...ఈ కార్యక్రమంలో సాక్షి రవీందర్ రెడ్డి, వివిధ పత్రికల విలేకరులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## వ్యవసాయ యూనివర్సిటి హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య

రాజేంద్రనగర్: అనుమానాస్పస్థితిలో అగ్రికల్చర్ బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తోటి విద్యార్థులను, వ్యవసాయ కళాశాల అధ్యాపకులను కలచివేసిన సంఘటన రాజేంద్రనగర్ లో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న రిత్విక్ రాజ్ ఈరోజు తోటి విద్యార్థులతో పాటు రాత్రి భోజనం చేసిన తర్వాత బయటకు రాలేదు.

## పేదల పాలిట గొప్ప వరం

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గంలో పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూపంలో ఆర్థిక సాయం అందింది. కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు లిలిబండి రమేష్లిలి ఆధ్వర్యంలో మొత్తం రూ. లిలి2,32,500లిలి విలువైన చెక్కులు మంగళవారం కూకట్‌పల్లి హేమదుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. పొద్దుటూరి నాగమణి రూ. 65,000, రాజా రూ. 60,000, గుంపు వాసుదేవరావురూ. 60,000, జుబేదా బేగం రూ. 47,500 రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరఖాస్తు చేసుకోగ 2,32,500/- రూపాయలు మంజురు అయినవి. చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సునీల్ యాదవ్ , గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999